# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 26 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


## ప్రయాణికులకు యమపాశంగా కంకర

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారు భూపాల్ పల్లి హనుమకొండ రహదారి పై పడి ఉన్న కంకర రాళ్లు ప్రయాణికులకు యమపాశంగా మారుతున్నాయని ప్రయాణికు లు వాపోతున్నారు. కొత్తగట్టు శివారులో గల క్రషర్ల నుండి రోజుకు వందలకొద్దీ ట్రాక్టర్లు టిప్పర్లు అధికలోడు కంకర వేసుకుని ప్రయాణం చేస్తుంటాయి. వాటి నుం డి రోడ్డుపై పడినటువంటి కంకర రాళ్లు ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ప్రతిరోజు వేల వాహనాలతో ద్విచక్ర వాహనాలతో ప్రయాణాలు చేస్తున్నటువంటి ఉద్యోగస్తులు అధికారులు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతూ పడిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారు. క్రషర్ల యజమానులు లాభార్జన ధ్యేయంగా అధికలోడుతో ట్రాక్టర్లను టిప్పర్లను పంపడం వలన కంకరపడి ప్రమా దాలు జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారు. అధికారులు ముడుపులు తీసుకుని చూచి చూడ నట్లు వ్యవహరిస్తూ విధి నిర్వహణను మర్చి పోతున్నారని ప్రజలు అనుకుంటున్నారు. ఇకనైనా అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించి అధికలోడులతో పోతున్నటువంటి వాహనాలను తనిఖీ చేసి రూల్స్ అధికమించి వెళుతున్నటువంటి వాహనాలను చీజ్ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# పక్కాగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

### మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా జరగాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి హౌసింగ్ పీడీ మాణిక్యం, డిపిఓ యాదయ్య తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ కార్యక్రమంపై. సంబంధిత ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన వెరిఫికేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన నివేదికల ననుసరించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయుట, పరిశీలించుటకు ఎంపీడీవోలు ఎఈ, ఏ.ఓ.,ఎంపీవో లను టీం గా ఏర్పాటు చేసిన బృందానికి పర్యవేక్షణ అధికారిగా మండలాల ప్రత్యేక అధికారులుగా ఉంటారని, జిల్లాలోని 21 మండలాలతో పాటు మున్సిపాలిటీలను కలిపి మొత్తం 67 మంది వెరిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ఏప్రిల్ 30 వరకు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువు లోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు.వేసవి వడగాలుల దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉపాధి పనులు మరే ఇతర పనులకు వెళ్ళే అవకాశం ఉన్నందున వెరిఫికేషన్ టీం లబ్ధిదారులు ఇంటివద్ద ఉన్న సమయంలో అధికారులు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు.



# గోర్ మాటీ ఆత్మగౌరవ సదస్సు విజయవంతం చేయండి

### ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకులలో శనివారం జరిగే గోర్ మాటీ ఆత్మ గౌరవ సదస్సును విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ పిలుపునిచ్చారు. సంగ్ మహారాజ్, దండి మ్యారాయా యాడీ మాకుల క్షేత్రంలో జరిగే గోర్ మాటీ ఆత్మ గౌరవ సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లంబాడిల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగే సప్త భవాని మాతలు, 6గురు జాతి గురువులు, బాలాజీ మహారాజ్, భవసంగ్ మహారాజ్, బుడియ బాపు, లింగ మసంద లోక మసంద్ల భోగ్ భంగార్ కార్యక్రమానికి జాతి గురువలు, సాదువులు,సంతువులు, బావాలు, భగత్‌ల చేతుల మీదుగా మాత్రమే జరిగే భోగ్ కార్యక్రమం మాకుల భవసంగ్ మహాజార్ వెంకటేశ్వరస్వామి వారి బండ్లు తిరిగే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలతో జాదవ్ రమేష్‌నాయక్,లంబాడీల ఐక్య వేదిక రాష్టర సమన్వయ కర్త బానోత్ సీతారాంనాయక్, గుగులోత్ రవినాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, భట్టునాయక్, బోడ రవినాయక్, బాసునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర కల్పించడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గం మండలం లోని గొర్లవీడు,వజినేపల్లి, నేరెడు పల్లి గ్రా మాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు.దళారి వ్యవస్థను నిర్మూలించడానికి ప్రభుత్వం కొనుగో లు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని,వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. ఆర్టిఏ సభ్యుడు సుంకరి రా మచంద్రయ్య,భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు,డిడబ్ల్యుఓ మల్లేశ్వరి, కాంగ్రేస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ధూల్మిట్ట బాలుర వసతి గృహంకు

# నూతన భవనం ఏర్పాటు చేస్తాం

- సదుపాయాలను కల్పిస్తా.. సేవలను వినియోగించుకోండి లక్ష్యం
- ధూల్మిట్ట మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంను పరిశీలించిన కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** వెనుకబడిన తరగతుల విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన వసతి గృహాలను, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని.. ధూల్మిట్ట మండల కేంద్రం లోని బాలుర వసతి గృహానికి సదుపాయాలను కల్పిస్తామని, సేవలను వినియోగించుకోవాలని విద్యార్థులకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం లోని బాలుర వసతి గృహంను హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తితో పాటుగా స్థానిక తహశీల్ధార్ సింహాచలం మధుసూదన్, అధికారులు, నాయకులు, ప్రజలతో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ... హస్టల్ నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. 1970కి పూర్వం ప్రారంభమైన తరువాయి 4లో

# ఉగ్రదాడి మృతులకు అఖిలపక్ష నాయకుల నివాళి




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి అఖిలపక్ష నాయకులంతా కలిసి శుక్రవారం మండల కేంద్రంలో సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రదాడిలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఉగ్రవాదులు మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో సైతం జమ్మూకాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్), రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, కాంగ్రెస్ నాయకులు రవిగౌడ్, ప్రభాకర్, రవి, కడారి రవి, మహేందర్, బీజేపి నాయకులు ముత్యాలు యాదవ్, ప్రభాకర్, సాయిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రవి, టీడీపీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల మల్లేష్, టీడీపీ మైనార్టి సెల్ నాయకుడు మహ్మద్ జహంగీర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమేశ్వర్, ఉపేందర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మహాకవుల పుణ్యభూమి సాహితీ యాత్ర



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పాలమూరు జిల్లా తెలుగు పండిత సమూహం ఆధ్వర్యంలో తెలంగాణ తెలుగు పాఠ్యపుస్తక మండలి సభ్యుడు, కవి పండితుడు పల్లెర్ల రామమోహనరావు డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ నాయకత్వంలో 23 మంది ఉమ్మడి పాలమూరు జిల్లా కవి పండితులు, ఉపాధ్యాయులు కలిసి తెలుగు మహాకవులను కన్న పుణ్యభూమి పాలకుర్తి సాహితీ యాత్ర 2025 శుక్రవారం పాలకుర్తికి చేరుకున్నారు. ఈ యాత్రలో తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడు, పోతనల జన్మస్థలం పాలకుర్తిలో శ్రీసోమేశ్వర లక్ష్మి నర్సింహస్వామి దేవాలయాన్ని, సోమనాథుని స్మారక కేంద్రం గూడూరులో ఉన్న 900 ఏండ్ల శాసనాన్ని సందర్శించారు. సోమనాథ కళాపీఠం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, లక్ష్మి నారాయణ, భుజేందర్, ఉపేందర్, రామాచారి, గిరిజ రమణ శర్మ, అనిత, రాజశేఖర శర్మ, తిరుపతమ్మ, నారద, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి




**ప్రజాపక్షం/హనుమకొండ :** సుదీర్ఘకాలంగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని పని చేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని దివంగత జర్నలిస్టుల ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ దివంగత ఎం సుధాకర్ రావు ప్రాంగణంలో క్యాతం విజయ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాద దాడిని ఖండించి మృతులకు సంతాపం తెలిపారు.ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్టు ఐజేయు నాయకులు దాసరి కృష్ణారెడ్డి , టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ముఖ్య అతిథిగా హాజరైయి మాట్లాడారు. దివంగత జర్నలిస్టు కుటుంబ సభ్యులకు యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటూ మీడియా అకాడమీ ద్వారా రావలసిన పెన్షన్ సౌకర్యంతో పాటు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉండే విధంగా కృషి చేస్తామని అన్నారు. అర్హులైన దివంగత జర్నలిస్టు కుటుంబానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద డబుల్ బెడ్ రూములు ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం సర్వసభ్య సమావేశం పలు తీర్మానాలు చేసింది. దివంగత జర్నలిస్టు కుటుంబానికి అందజేస్తున్న పెన్షన్ ఐదు సంవత్సరాలు కాకుండా పూర్తి కాలం ఇవ్వాలని దివంగత జర్నలిస్టు పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా విద్యను అందించాలని, దివంగత జర్నలిస్టు కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో దివంగత జర్నలిస్టులకు కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని తీర్మానం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బి సమంత కుమారి, ఉపాధ్యక్షులుగా పోలు దేవకి, ప్రధాన కార్యదర్శిగా చిర్ర మానస, సహాయ కార్యదర్శి ఎండి ఆర్షియా తబసమ్, కోశాధికారిగా క్యాతం విజయ,కార్యవర్గ సభ్యులుగా హెచ్ .రజిత, వాడపల్లి కస్తూరి, ఆరూరి రాజేశ్వరి, బంక రమ, కే.సుహాసిని,బి.వసుమతి లను ఎన్నుకున్నారు.

## ఉగ్రమూకలను మట్టు పెట్టాలి

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి



**ప్రజాపక్షం/చిట్యాల:** జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం హేమమైన ఆగాయిత్యా చర్యాని దాడిలో పాల్గొన్న వారిని కఠినంగ శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు నరహంతక దాడి చేసి హింసించి చంపడం భారత వానిని అతలాకుతలం చేసే విధంగా ఈ చర్యకు పాలు పడ్డారని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి పిలుపు మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో ఉగ్ర దాడిలో మృతి చెందిన మృతులకు వారి ఆత్మ శాంతి చేకూరాలని కాగడాలతో, కొవ్వొత్తులతో ర్యాలీ చేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుష్య ఘటనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,కార్యదర్శి గడ్డం కొమురయ్య, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయ కొమురు,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ చేపట్టే రజితోత్సవ సభలో పెద్దయెత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. శుక్రవారం వెంకటాపురం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ములుగు జిల్లాలలో వెంకటాపురం మండలం నుండి పార్టీ కార్యకర్తలు నాయకులు పాదయాత్ర ద్వారా ఛలో వరంగల్ చేరుకొని సభ విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మాజీ జడ్పిటిసి గై అశోక్ రుద్రమాదేవి, మాజీ మండలాధ్యక్షుడు పోరిక అర్జు నాయక్, గ్రామ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 27న జరిగే రజితోత్సవం సభకు తరలిరావాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కేంద్రంలోని రెండోవ డివిజన్ గుండ్ల సింగారం కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గణిపాక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న జరిగే రజోత్సవం సభ సందర్భంగా సభను విజయవంతం చేయాలని గుండ్ల సింగారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడియా రాజు నాయక్, సీనియర్ నాయకులు గాదే మొగిలి, మాదాసి కళ్యాణ్ ,రెండోవ డివిజన్ మైనార్టీ సెల్ సయ్యద్ ఖలీల్ ,జన్ను కృష్ణ యూత్, అధ్యక్షుడు గాదే శివ కుమార్, బ్రహ్మచారి భూక్య మోహన్ అజ్మీర వెంకటేష్, సమ్మయ్య, తిరుపతి, ఇందిరమ్మ కాలనీ ఖలీల్ , యూత్ .ప్రశాంత్, నవీన్ ,అభిలాష్ ,బిక్షపతి, జనక్ ప్రసాద్ ,శ్రవణ్ ,రాజు, రూపేష్ ,అఖిల్ .మహిళలు విజయ రెడ్డి ,రజియా, అమరమ్మ, తదితరు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో స్టేట్ 5వ ర్యాంక్ సాధించిన లక్ష్మిప్రణవి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన లక్ష్మి ప్రణవి ఇంటర్‌లో స్టేట్ 5వ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించింది. లక్ష్మి ప్రణవి విద్యార్థి దశ నుంచే ఒక నిర్దిష్ట లక్ష్యం చేసుకుని చదివితే ఆ లక్ష్యాన్ని అవలీలగా చేరుకోవచ్చని నిరూపించింది. వివరాల్లోకి వెళితే మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పాతకోటి మల్లేశం పద్మ దంపతుల కూతురు లక్ష్మి ప్రణవి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు గాను 434 మార్కులను సాధించి రాష్ట్రంలోనే 5వ ర్యాంకు సాధించిన వ్యక్తిగా నిలిచింది. దీంతో ఆమెను గ్రామ బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్‌గౌడ్, గ్రామస్థులు అభినందించారు. పై చదువులు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## పహల్గామ్ ఉగ్రదాడిపై ముస్లింల నిరసన



**ప్రజాపక్షం/టేకుమట్ల :** పహల్గామ్ ఉగ్రవాదులు టూరిస్టులపై దాడి చేసిన సంఘటనను నిరసిస్తూ మండలం వెలిశాల గ్రామ తవక్కల్ మజీద్ ఎదుట శుక్రవారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముస్లింలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తవక్కల్ మజీద్ సదర్ ఎండి కమ్రుద్దీన్ మాట్లాడుతూ, ఉగ్రవాదుల దాడి అమానుషమని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లింలు ఎండి .తాజుద్దీన్, అఫ్జల్, మొయిజుద్దీన్, షబ్బీర్, ముస్తఫా, అక్రమ్, బియబాని, ఎండి. కమ్రుద్దీన్, నసీరుద్దీన్, రఫిక్ , అలీ,నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 27న ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజితోత్సవ సభ

### బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజ్



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఎల్కతుర్తి లో జరిగే బీఆరెస్ పార్టీ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని ఆత్మకూరు మండల బీఆరెస్ పార్టీ ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లో బీఆరెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు రాయరాకుల రవీందర్ (D.R) అధ్యక్షత కార్యకర్తల శుక్రవారం సమమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో బీఆరెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ శనివారం జరుగబోయే రజతోత్సవ మహా సభకు ఆత్మకూరు మండలం లోని అన్ని గ్రామాల నుండీ ప్రజలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా టిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు తరలిరావాలని కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.. అధికారం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నిస్సహాయత వ్యక్తపరుస్తున్నారని తెలియపరిచారు.ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ సావురే కమల రాజేశ్వర్ రావు, పెద్దాపూర్ పిఎసిఎస్ మాజీ ఛైర్మెన్ నాగనబోయిన సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ కక్కేర్ల సుధాకర్ గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ బత్తిని వంశీ గౌడ్, గ్రామ బీసీసెల్ అధ్యక్షుడు వనపర్తి శ్రీధర్, చల్లా వీరాభిమాని వేల్పుల గణేష్ ,నమిండ్ల రాజ్ కుమార్,కందికొండ నరేష్,ఎలుకటి బాలరాజు, వనపర్తి ప్రదీప్,కొత్త భిక్షపతి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన మధు, చిదిరాల రామస్వామి, ఎండీ మైబు (హమాలీ)లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పెండ్లి భాస్కర్, తదితరులున్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న ఐకేపీ కేంద్రంలో విక్రయించిమద్దతు ధర పొందాలని ఏపీఎం రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకేపీ కేంద్రాలలో మాత్రమే విక్రయించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ పోరెడ్డి సత్యనారాయణరెడ్డి, గ్రామ రైతులు గడ్డం రాజు, దేవేందర్, భాస్కర్, సీసీలు మెరుగు నరసింగం, మహిళా సంఘం సభ్యులు, వీఓఏలు , రైతులు పాల్గొన్నారు.

## వరి కోతల్లో పాటించాల్సిన అంశాలపై సూచనలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని వంగపహాడ్ గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి అడ్లూరి అనురాధ హార్వెస్టర్ ఓనర్స్, డైవర్లకు, రైతులకు వరి కోతల సమయంలో పాటించాల్సిన అంశాలపై సూచనలు చేశారు. వరి కోసేటప్పుడు తాలు గింజలు, చెత్త రాకుండా హార్వెస్టర్ బ్లోవేర్ ఆక్టివ్ బోడ్‌లో ఉంచాలని, ఆర్‌పీఎం 18 నుంచి 19 పైన ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఓ అనురాధతోపాటు ఏఈఓ అనూష, వంగపహాడ్ సొసైటీ చైర్మన్ రాజేష్‌గౌడ్, హార్వెస్టర్ ఓనర్ గోపాల్‌రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసన



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**జమ్మూకాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ మండల కేంద్రంలోని మదీనా మస్జిద్ వద్ద ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ముస్లింలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం ఉగ్రవాదం నశించాలి,దోషులను శిక్షించాలంటూ నినాదాలు చేసారు.అనంతరం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా దేశ ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని అన్నారు.భారత దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని చటుతుందని కుల మతాలకతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి ఉంటున్నారని అన్నారు.ఇస్లాం అంటేనే శాంతి అని ఇస్లాంలో హింసకు తావులేదని అన్నారు. ఇలాంటి దాడులు చేసి దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయలేరని అన్నారు.దాడికి పాల్పడిన దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని అన్నారు.దేశంలో శాంతికి విఘాతం కలిగించాలని చూస్తున్న పాకిస్తాన్ దుశ్చర్యలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ ఇర్షాద్,మదీనా మస్జిద్ అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్,ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు అమీన్,ఇల్యాస్,అజ్మత్,చాంద్,అస్రార్ అహ్మద్ ఖురేషి,కలీం,షఫి,తదితరులు పాల్గొన్నారు.

## రజోత్సవ సభ విజయవంతం చేయాలంటూ బైక్ ర్యాలీ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నగరంలోని 11, 29వ డివిజన్లలో బీఆర్ఎస్ నాయకులు 25వ వార్షికోత్సవ సభకు తరలిరావాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో భద్రకాళి టెంపుల్ నుంచి ర్యాలీ నిర్వహించి 29వ డివిజన్ రామన్నపేట బొడ్రాయి వద్ద పూజలు చేశారు. అనంతరం పాపయ్యపే పెద్ద మోరి వద్ద బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. రామన్నపేట, బెస్త సంఘం, రఘునాథ్‌కాలనీ, పాపయ్యపేట, ఓఎస్ నగర్, రంగంపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ వద్దిరాజు గణేష్, 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, ఎండీ షఫీ, రాచర్ల రాము, గట్టు చందు, తాళ్లపల్లి రమేశ్, పూజారి కుమారస్వామి, మాల్వ రాజు, ఇజ్జగిరి భీమరాజు, బొమ్మకంటి క్రాంతి, తైసిన్ అక్బర్, ముజీబ్, మైదం కరుణాకర్, గొర్రె అరుణ్, బూస శేఖర్, సతీష్, పూజారి సారంగపాణి, 11వ డివిజన్ నుంచి మాల కుమ్మరి పరశురాములు, ప్రదీప్, ఆయేషా ఫాతిమా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాంచారమ్మ దేవతకు భక్తులు మొక్కులు చెల్లించుకోవాలి

### నాంచారమ్మ జాతర పనులను ప్రారంభించిన ములుగు జిల్లా ఆదివాసి తెలంగాణ ఎరుకల సంఘం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** నాంచారమ్మ దేవతను అధిక సంఖ్యలో వచ్చి భక్తులు మొక్కులు చెల్లించుకోవాలని ములుగు జిల్లా ఆదివాసి తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని రామంజపురం గ్రామ సమీపంలో గల నాంచారమ్మ ఆలయ ప్రాంగణంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆదేశాల మేరకు నాంచారమ్మ జాతర జరుపుటకుఏర్పాట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి మాట్లాడారు.ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపురంలో 812 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయ నిర్మాణం ,జాతర 12 మే 2025 వైశాఖ శుద్ధ పౌర్ణమి సోమవారం రోజున నాంచారమ్మ జాతర అంగ రంగ వైభవంగా డప్పు సప్పులతో తాళ మేలాలతో బోనాలతో శివసత్తుల తో ఊరేగింపుగా అమ్మవారి జాతర జరపబడును అని అన్నారు. నాంచారమ్మ జాతరకు ఆదివాసి ఎరుకల కులస్తులు నాంచారమ్మ భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ, తెలంగాణ ఆదివాసి ఎరుకల యువజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చారు.ఈ జాతర కి రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ పివో లను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ భాస్కర్ ,మేడ బంగారయ్య, సాళ్ళ బాబు, ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లస్వామి, కోశాధికారి పాలకుర్తి సురేష్, సహాయ కార్యదర్శులు దేవర్ల పరమేష్, కేతిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఎంఆర్ఓకు వినతి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా హసన్ మండలం భీమారం గ్రామంలోని కత్తి గుట్ట సర్వేనెంబర్ 340/1 సంబంధించిన భూమికి నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూహసన్ పర్తి ఎమ్మార్వోకుభూ పోరాట కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని సమర్పించారు.1984లో అప్పుడు ఉన్నటు వంటి ప్రభుత్వం ఎస్సీలకు మనిషికి 15 గుంటల చొప్పున ఇవ్వడం జరిగిందని అట్టి భూమినీ ఆర్ ఆర్ ఓ రోడ్డు కింద భూమిని తీసుకున్నామని ఉద్దేశంతో అప్పుడు ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై వారికి ఉన్నటువంటి పట్టపాస్ బుక్ పహాణీలో పేరు లేకుండా తీసివేయడం జరిగిందని కాబట్టి అప్పటినుండి పేదలు సమీకృతులే గవర్నమెంట్ కు చాలా సందర్భాల్లో వినతి పత్రాలు ఇచ్చామని అయిన ఈ సమస్యను పట్టించుకునే నాథుడేలేరు అని అంటూ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి భూ భారతి పట్ట పాస్ బుక్ లు మంజూరు చేసి సర్వే చేసి హద్దులు చూపించాలని భూ పోరాట కమిటీ సభ్యులు ఎస్ .కోటేశ్వర్, ఎస్. యాదగిరి, ఎస్. పరమేష్, ఎస్. పాల్, ఎస్ .కిషన్ కోరారు.

## ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ర్యాలీ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం, బైసరన్ పర్యాటక ప్రాంతంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర మూకల మారణ కాండను నిరసిస్తూ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ అమానవీయ ఘనటలో ప్రాణాలు కోల్పోయిన ఆత్మలకు శాంతి చేకూరాలని నివాళులర్పిస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదుల కిరాతక, అనాగరిక చర్యలను ఖండిస్తూ నినాదాలు చేస్తూ కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లె సంపత్, ఛాంబర్ సంబంధిత అన్ని సెక్షన్ల అద్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు, మార్కెట్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం పేదల సంక్షేమం కోసమే వక్ఫ్ చట్ట సవరణ

**ప్రజాపక్షం/కమలాపూర్;**కమలాపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణ 2025 అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, మండల కన్వీనర్ భూపతి ప్రవీణ్ లు మాట్లాడుతూ.... పేదల భూములు కొంత మంది పెత్తందారుల చేతిలో ఉండి వక్ఫ్ పేరిట పేద అమాయకమైన ముస్లింలను ముస్లిమేతరులను ఇబ్బంది పెడుతున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ చట్టానికి సవరణ అవసమని దేవుడు పేరిట ఇచ్చే భములను వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని పేదలకు పంచాలని, కనీసం సామాన్యుడు తమ కోర్టుకు చెప్పుకోలేని పరిస్థితి నుంచి ఈ రోజు ఈ చట్ట సవరణ ద్వారా తమ బాధను కోర్టుకు విన్నవించుకునేలా ఈ చట్టాన్ని రూపొందించడం ఆనందదాయకంగా అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు .కార్యక్రమంలోకార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించిన వారికి సన్మానం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో ఉన్న పోషమ్మ గుడి చుట్టు పెన్సింగ్ లేకపోవడంతో గత వారం రోజుల క్రితం ఓదెలు దంపతులు ముందుకు వచ్చి చూసి చుట్టు పెన్సింగ్ చేసి గేట్ ఏర్పాటు చేశారు. గత రెండు రోజుల క్రితం గ్రామంలో బొడ్రాయి పండగ సందర్భంగా గ్రామంలోని పెద్దలందరు కలిసి బొడ్రాయి పండగకు వచ్చిన గూడెల్లి ఓదెలు, కేతారాణి దంపతులను ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ పోషమ్మ గుడి చుట్టు పెన్సింగ్ వేసి గేట్ పెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దేవేందర్ రావు, వజ్జ రాజు, గుట్టమీది మునలయ్య, ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పిడబోయిన స్వామి, తవిటి నారాయణ, వజ్జ సత్యం, జబ్బ సమ్మయ్య, మంకిడి సమ్మయ్య, గూడెల్లి సమ్మయ్య , లక్ష్మి , సంపత్, అరుణలతో 50 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళితులను అన్ని విధాలుగా మోసం చేసిన బిఆర్ఎస్

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** 100 సభలు పెట్టిన తెలంగాణ రాష్ట్రంలో ఇంకా 10 సంవత్సరాలు పరిపాలించడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడే అని మోసం చేసిన హామీ దళితులపై సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల లో జరిగిన ఘటన ఇంకా దళితులు మర్చిపోలేదు అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆర్థిక వనరులతో నిల్వతో ఉన్న రాష్ట్ర బడ్జెట్ ను తన కుటుంబానికి అక్రమంగా రాష్ట్ర సంపాదన దోసి పెట్టారని అన్నారు. అంతేకాకుండా కెసిఆర్ దళితుల పట్ల అనేక పథకాలను ఆశ చూపి ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్ ది అని తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే మొట్ట మొదటిసారిగా దళిత ముఖ్యమంత్రి చేస్తాను అని, దళితులకు మూడెకరాలు, దళిత బంధు, అంటూ తడిగుడ్డ లో కత్తి పెట్టి కోసినట్టుగా చేసిన ఘనత కేసిఆర్ ది అని ఇంకా దళితుల పట్ల ఎనలేని ప్రేమ చూపిస్తున్నట్టు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పరిపాలనలో దళితులకు అవమానాలు జరిగాయి తప్ప ఎలాంటి న్యాయము జరగలేదని పేర్కొన్నారు. ఇంకా 100 భారీ బహిరంగ సభలు పెట్టిన 10 ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉ ండబోతుందని ఇందులో న్యాయ నిర్ణేతలు ప్రజలేనని ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తుందో ప్రజలకె తెలుసు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై బు రద చల్లడం కోసం మైకులు పెట్టి మొత్తుకున్న బిఆర్ఎ స్ పార్టీని ప్రజలు ఇక నమ్మే పరిస్థితులు లేరని ఎద్దేవా చేశారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు, రైతు రుణమాఫీ, ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్,రైతు భరోసా, సన్న బియ్యం, ఇ ందిరమ్మ ఇండ్లు ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ గురుకుల విద్యార్థులకు 40 శా తం డైట్ అండ్ కస్మోటిక్స్ చార్జీల పెంపు అనేక స ంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే బిఆర్ఎస్ మాత్రం తె లంగాణ రాష్ట్ర ప్రజలకు అందించడం ఇష్టం లేకజీ ర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీపై లేని పోనీ ఆరోపణలు చే స్తున్నారనిఅన్నారు.ఫామ్‌హౌస్‌లోపడుకోవడముఏంటి అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి సలహా లు సూచనలు ఇవ్వడానికి అనుభవజ్ఞునిగా కెసిఆర్ అసె ంబ్లీకి వస్తే బాగుంటుందనిఆయనఆశాభావంవ్యక్తం చేశారు.

# మలేరియా నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం ఉండాలి

## డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు




**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** మలేరియా నియంత్రణకు వైద్య సిబ్బందితోపాటు ప్రజల భాగస్వామ్యం కావాలని డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది భాగస్వామ్యముతో వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలి నుంచి కెమిస్ట్రీ భవన్ వరకు ప్లకార్డ్స్ చేత పట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. తరువాత పోచమ్మ మైదాన్ కెమిస్ట్రీ భవన్‌లో జరిగిన అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం నినాదం మరింత పట్టుదలతో సమిష్టి కృషి ద్వారా సమాజ భాగస్వామ్యంతో 2030 సంవత్సరం వరకు మలేరియా రహిత సమాజాన్ని సాధించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గత అనుభవాల దృష్ట్యా వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మలేరియా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇంటింటి జ్వర సర్వేలు చేపట్టి వ్యాధి పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించాలన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని తెలిపారు. మలేరియా నివారణ చర్యలలో భాగంగా నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలని కోరారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతలో భాగంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత చర్యలు పాటించి, వ్యాధుల, స్వీయ రక్షణ పొందాలని కోరారు. కీటక జనిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు డాక్టర్ భరత్, డాక్టర్ యశస్విని, అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, డిఎంఓ రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ అసిస్టెంట్ మలేరియా అధికారి మాడిశెట్టి శ్రీనివాస్, అజయ్, విజయేంద్ర కుమార్, హెల్త్ సూపర్వైజర్లు మధుకర్, సదానందం, అంజద్ అలీ, నర్సమ్మ, వైద్య సిబ్బంది నాగరాజు, మురళి, సత్యనారాయణ, చక్రపాణి, కుమార్, కోర్నేల్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశాలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఈసంపెల్లి బాబు




**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో ఉన్న ప్రజాసమస్యలు పరిష్కారం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని పట్టణంలో నీటి ఎద్దటిని నివరించాలని, పేదలు గుడిసెలు వేసుకున్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు ప్రభుత్వని డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో పేదలు ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పరిస్థితులలో ఉన్నారని, చుట్టూ పరదలు కట్టుకొని రేకులు వేసుకొని నివాసం ఉంటున్న పరిస్థితి ఉందన్నారు. స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు తక్షణమే మంజూరు చేయాలనీ అన్నారు.అదేవిధంగా రేషన్ కార్డు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామనే ఆలోచనని విరామించుకోవాలని అన్నారు. గడిచిన 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేనటువంటి పరిస్థితి పట్టణంలో నివసిస్తున్న అనేకమందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, అందువలన ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలకు దూరం అవుతున్న పరిస్థితి ఉందన్నారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులలు అనేకమంది సంవత్సరం క్రితం పెన్షన్ కి దరఖాస్తు చేసుకున్నారిన వారికి మంజూరు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. నర్సంపేట పట్టణంలో మంచినీటి ఎద్దడి ఏర్పడుతుంది నాలుగు, ఐదు రోజులకి ఒక్కసారి నల్లాలు వస్తున్నాయని, దీని వలన ప్రజలు నీళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాల నుండి నీళ్లు తీసుకొస్తున్న పరిస్థితి ఉందన్నారు. నర్సంపేట పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసేల కాలనీలో మంచినీరు, కరెంట్, స్ట్రీట్ లైట్స్, లేక ఇబ్బందులు పడుతున్నారని వారిని పట్టించుకోవడంలో మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేకపోతే పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కంది కొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండీ ఫరిదా ,వజ్జంతి, విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న రుద్రరపు లక్ష్మి , జగన్నాధం, కార్తీక్, బి. లక్ష్మి , గణిపాక విలియం, కేరి, దాసరి నరేష్. లక్క రాజు, మోలుగురి రాజు, యాకయ్య, ఐటిపాముల వెంకన్న, ఎల్లయ్య, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

## ఎంసిపిఐ(యు)రాష్ట్ర కార్యదర్శి రవి



**ప్రజాపక్షం / నర్సంపేట :** అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో వారి ఆశయసిద్ధికై దోపిడి వర్గ నిర్మూలన కోసం , ప్రజా పోరాటాలను ఉదృతం చేస్తామని ఎంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు . నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను గ్రామ పార్టీ కార్యదర్శి అనుమల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అమరవీరుల స్మారకార్థం నిర్మించిన స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓంకార్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించబడ్డాయని, ప్రజా పోరాటాలను చూసి ఓర్వలేని దోపిడి వర్గ పాలకులు, ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి ఆణిముత్యాలు లాంటి నాయకులను హత్య చేశారని, వారు భౌతికంగా దూరమైనా వారి ఆశయాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. వారి త్యాగాలు వృధా కావన్నారు, .రాష్ట్రంలో ప్రజా సమస్యలు తీవ్రంగా పెరిగిపోయాయని ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ప్రజలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. అమరవీరులు చూపిన బాటలో ప్రజా సమస్యలపై సమర శీల పోరాటాలు నిర్మిస్తామన్నారు. సభలో ప్రముఖ కవి, గాయకులు యోచన కళాబృందం, ఐక్య ప్రజానాట్యమండలి కళాబృందం నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ , ప్రముఖ కవి గాయకులు యో చన , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి , ఎన్ రెడ్డి హంస రెడ్డి ,మంద రవి ,కన్న వెంకన్న ,మాస్ సావిత్రి , గడ్డం నాగార్జున , ఎండి రాజా సాహెబ్ , కొత్తకొండ రాజమౌళి ,కనకం సంధ్య ,కేశెట్టి సదానందం ,ఎండి మా షూక్ ,ఎల్లబోయిన రాజు ,కల కోట్ల యాదగిరి ,మార్త నాగరాజు ,సుధా , కర్నె సాంబయ్య ,గుర్రం రవి , ఆకుల రాజేందర్ ,వక్కల రాజమౌళి ,కొప్పుల సమ్మక్క ,వైనాల పద్మ ,కేశెట్టి శ్రీను , అల్లం నరసయ్య ,అమరవీరుల కుటుంబ సభ్యులు ,ప్రముఖ కళాకారులు తాళ్ల సునీల్ , గాదెపాక బాబు ,బరిగల రవీందర్ ,రావుల శంకర్ ,అనిల్ కర్ణ ,నరసింహా ,సింగన బోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు .

# పోచమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించిన వారికి సన్మానం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలో ఉన్న పోషమ్మ గుడి చుట్టు పెన్సింగ్ లేకపోవడంతో గత వారం రోజుల క్రితం ఓదెలు దంపతులు ముందుకు వచ్చి చూసి చుట్టు పెన్సింగ్ చేసి గేట్ ఏర్పాటు చేశారు. గత రెండు రోజుల క్రితం గ్రామంలో బొడ్రాయి పండగ సందర్భంగా గ్రామంలోని పెద్దలందరు కలిసి బొడ్రాయి పండగకు వచ్చిన గూడెల్లి ఓదెలు, కేతారాణి దంపతులను ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ పోషమ్మ గుడి చుట్టు పెన్సింగ్ వేసి గేట్ పెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దేవేందర్ రావు, వజ్జ రాజు, గుట్టమీది ముసలయ్య, ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పిడబోయిన స్వామి, తవిటి నారాయణ, వజ్జ సత్యం, జబ్బ సమ్మయ్య, మంకిడి సమ్మయ్య, వాసం నారాయణ, ఆగబోయిన సాంబయ్య, వజ్జ లక్ష్మయ్య, నాగయ్య, వజ్జ నర్సయ్య, పాపయ్య, వాసం పాపయ్య, తవిటి లక్ష్మి , వజ్జ పద్మ, కల్తీ నర్సక్క, చేరుకుల శ్రీలత, శోభ, డబ్బకట్ల సమ్మక్క, గూడెల్లి సమ్మయ్య , లక్ష్మి , సంపత్, అరుణలతో 50 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 900 మంది పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఐదవ రోజు కేయూ పరిపాలన భవనం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులను అబ్జార్బ్షన్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా యూనివర్సిటీ లలో చేపట్టబోయే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలలో పార్ట్ టైం అధ్యాపకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవోజి నాయక్ డాక్టర్ మోహన్ డాక్టర్ ప్రగతి డాక్టర్ వినోద డాక్టర్ భాగ్యమ్మ డాక్టర్ మయూరి డాక్టర్ సరిత డాక్టర్ జోత్స్న డాక్టర్ శేషు డాక్టర్ శ్యామ్ సుందర చారి డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ ప్రసన్న డాక్టర్ రమేష్ డాక్టర్ సదానందం డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు

# ధూల్మిట్ట బాలుర వసతి గృహంకు నూతన భవనం ఏర్పాటు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ధూల్మిట్ట గ్రామంలోని వెనుకబడిన తరగతుల వసతిగృహం నేడు పూర్తి శిధిలావస్తకు చేరుకుంది. గతంలో 2020లో ధూల్మిట్ట నూతన మండల కేంద్రం ఏర్పాటు సందర్భంగా బాలుర వసతి గృహంను అప్పటి గ్రామ సర్పంచ్ దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పోతరాజు మదు, స్థానిక నాయకులతో కలసి అప్పటి ఆర్డీవో, జిల్లా సాంఘీక సంక్షేమశాఖ ఇంచార్జి జయచంద్రారెడ్డి పరిశీలించి, మాట్లాడుతూ.. కరోన కారనంగా హాస్టల్ లో విధ్యార్థులు లేరని, పాఠశాలలు ప్రారంభం అయ్యే వరకు భవనానికి పలు ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని (ఎచ్‌డబ్లుఓ) హాస్టల్ వార్డన్ కూమార స్వామికి సూచించారు. దానికి కావల్సిన నిధుల కోసం ఎస్టీమేషన్ తయారు చేయాలని అన్నారు. కాని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ దిశగా అడుగులు పడలేదని కలెక్టర్ దృష్టికి ఎంఆర్‌పీఎస్ మండల సీనియర్ నాయకులు సుందరగిరి భాక్కర్, నాయి బ్రాహ్మణ సేవాసంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్ కుమార్‌లు స్థానిక నాయకులతో కలసి తీసుకరాగ సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ హామి ఇచ్చారు. దింతో బాలుర వసతి గృహానికి పూర్వవైభవం వస్తుందని మండల ప్రజలు నమ్మకంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సింహాచలం మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ జడ్పిటీసీ గిరి కొండల్ రెడ్డి, జనగామ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, నాయి బ్రాహ్మణ సేవాసంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్ కుమార్, ఎంఆర్‌పీఎస్ మండల సీనియర్ నాయకులు సుందరగిరి భాక్కర్, తాజామాజీ ఉప సర్పంచ్ పోతరాజు మదు, స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్, మండల మైనారిటీ అధ్యక్షులు ఎండి. రఫీ, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, గ్రామ యువజన, కుల సంఘాల నాయకుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరిట రైతుల పొట్టకొట్టొద్దు

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండల పరిధిలోని సింగాటం, బంగ్ల వెంకటాపూర్, కోల్గూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సకల సదుపాయాలు కల్పిస్తుండగా, తేమ పేరిట కోత కోయకుండా ధాన్యాన్ని 41 కేజీలకు మించి తూకం వేయవద్దని సూచించారు. అకాల వర్షాలు పడుతున్నందున తార్పారిన్లు, ధాన్యం తరలింపు వాహనాలు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని, నిబంధన మేరకు దాన్యం కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ధాన్యం తరుగు పేరిట గతంలో ఫిర్యాదు రాగా, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. సన్నధాన్యం సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉండగా, రూ 500 బోనస్ అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలలో జమ అయ్యేలా చూడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిల్వ ఉండకుండా చూడాలని, సెంటర్ల నిర్వాహకులు దళారీ దందా ప్రోత్సహించకుండా రైతులకు న్యాయం చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సెంటర్ల వద్ద అధికారుల నిఘా కొనసాగాలని, రైతులకు సమస్యలు ఉత్పన్నమైతే ప్రభుత్వం, అధికారుల దృష్టికి తేవాలని వివరించారు.



## భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,జహిరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి అదనపు కలెక్టర్ మాధురిలతో పాల్గొన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు .జహిరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ ,ఝరాసంఘం, న్యాలకల్, మండలాల్లో భూ భారతి చట్టం అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ మాదురి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూ భారతి చట్టంలో రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూసమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టంతో రైతులకు చాలా ప్రయోజనం కలుగుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవాలో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ సదస్సులలో రాంరెడ్డి,బాలశంకర్,రైతులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/పాపన్నపేట:** గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారం వెలుగు చూసింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి పాపన్నపేట గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఉండటాన్ని శుక్రవారం అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వ్యక్తి వయస్సు సుమారు 3040 ఏళ్ల మధ్య ఉంటుందని, ఒంటిపై కుంకుమ రంగు షర్టు, నలుపు గ్రే రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని చెప్పారు. కుళ్ళి పోయిన స్థితిలో ఉన్న మృత దేహాన్ని బట్టి, సుమారు పది పదిహేను రోజుల క్రితం ఉరి వేసుకొని మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే మెదక్ గ్రామీణ సీఐ రాజశేఖర్ రెడ్డి సెల్ 8712657916, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సెల్ 8712657920 ఫోన్ చేయాలని సూచించారు.

## ఆధ్యాత్మిక చింతన అవసరం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని పురాతన రామాలయం, శ్రీ సీతారామ క్షేత్రం, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయాల్లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావుకు ఆలయ మర్యాదలు, పూర్ణకుంభ స్వాగతం పలకగా, అనంతరం ఆలయాల వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మాజీ జడ్పీటీసీ డాక్టర్ మల్లేశంను ఆయన పరామర్శించారు. ఆ తర్వాత ప్రజ్ఞా గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జాకీయోద్దీన్, ప్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా స్వామి వారి విమాన రథోత్సవం



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ పట్టణంలోని పురాతన శ్రీ సీతారామ, శ్రీ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున స్వామివారి విమాన రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు రాజశేఖర శర్మ నేతృత్వంలో రథప్రతిష్ట నిర్వహించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన పుష్పరథంపై శ్రీ సీతారాములు, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాలను అదృష్టంపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు భక్తుల దర్శనార్థం అక్కడే ఉంచి అనంతరం విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనుల జయజయ ధ్వానాలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మహిళల కోలాటం మధ్య స్వామి వారి విమాన రథోత్సవాన్ని గజ్వేల్ పట్టణ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారి విమాన రథానికి మంగళ హారతుల మధ్య మహిళలు అడుగడుగునా ఘన స్వాగతం పలకగా, ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి హరీష్ రావు, యాదవ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజమౌళి గుప్త, భాస్కర్, ప్యాక్స్ వెంకట్ గౌడ్, కృష్ణారెడ్డి, నరేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ రావు, వైశ్య సంఘం పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/గజ్వేల్:** పహేల్గాంలో జరిగిన ఉగ్రవాదుల మారణ హోమానికి నిరసనగా శుక్రవారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గజ్వేల్ తంజీముల్ మజీద్ కమిటీ సదర్ సయ్యద్ మతిన్ నేతృత్వంలో పట్టణంలోని అన్ని మజీద్ లలో ముస్లింలందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతిన్ మాట్లాడుతూ, భారతీయులపై జరిగిన దాడిని ముస్లిం సమాజం మొత్తం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. మా తోటి భారతీయులను చంపిన ఏ ఒక్క తీవ్రవాదిని వదిలిపెట్టకూడదని, ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్ కు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఏ మతం కూడా హింసను ప్రోత్సహించదని, ఏ మతమైనా పరమత సహనాన్ని బోధిస్తుందని అన్నారు. మతం పేరుతో చేసే ఈ మారణ హోమానికి ఇస్లాం అనుమతించదని, ఇలాంటి వారు ఇస్లాంకు వ్యతిరేకమని తెలిపారు. అయితే వారు అసలు ముస్లింలే కాదని పేర్కొంటూ భారతదేశ సమైక్యత, సమగ్రతను దెబ్బతీస్తూ ప్రజాస్వామ్యాన్ని మంట గలపాలనే ఉద్దేశంతోనే దాడులు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఎవరు ఎంతలా ప్రయత్నించినా, అన్ని మతాలు కలిసి జీవిస్తున్న భారత్ లో ఇలాంటి దాడులు, ఆకృత్యాలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయలేరని, ఎన్ని శక్తులు ప్రయత్నించినా వారి కుట్రలు ఫలించబోవని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, నేతలు మహమ్మద్ యూసుఫొద్దీన్, వజీర్ ఖాన్, హాఫిజ్, తాలిబ్ హుస్సేన్, అక్తరుల్ల బేగ్, మొహమ్మద్ సమీర్, షేర్ అలీ, మొహమ్మద్ రియాజ్, మొహమ్మద్ అక్బర్, సయ్యద్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి ప్రియాంకకు భద్రాచల తలంబ్రాలు అందజేత

**ప్రజాపక్షం/గజ్వేల్:** భద్రాచలంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి గజ్వేల్ రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో గోటి తలంబ్రాలు అందజేయగా, స్వామి వారి కళ్యాణ మహోత్సవ అనంతరం వారు అందజేసిన ముత్యాల తలంబ్రాలను శుక్రవారం గజ్వేల్ కోర్టు జడ్జి ప్రియాంకకు రామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి భక్త సమాజం అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలను ఆమె ప్రశంసించారు. ప్రతి ఏటా రామరాజు గోటి తలంబ్రాలను భద్రాచల స్వామివారి కళ్యాణానికి అందించడం గొప్ప విషయమని, ఇందుకు ఆ శ్రీరామచంద్రుడి ఆశీస్సులు ఎప్పుడూ రామరాజుపై ఉండాలని ఆకాంక్షించారు. సామజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ, రాముని కోసమే తన జీవితం అంకితం చేసిన రామకోటి రామరాజు ధన్యుడని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ శిశు మందిర్ ప్రిన్సిపల్ కొరిడే హరిణ పవన్, గంజి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి దోమలు ప్రధాన శత్రువులు

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రజారోగ్యానికి దోమలు ప్రధాన శత్రువులని శ్రీగిరిపల్లి వైద్యాధికారి డాక్టర్ బల్వీర్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీగిరిపల్లి, ప్రజ్ఞాపూర్ లలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ బల్వీర్ సింగ్ మాట్లాడుతూ, దోమలు మానవాళికి ప్రధాన శత్రువులని" దోమల వల్ల మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, లాంటి వ్యాధులు సంక్రమిస్తాయని చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరు వారి ఇంటి వద్ద నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. అయితే ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం 2030 వరకు మలేరియా నిర్మూలించాలని, దీనికి ప్రజలందరికీ సహకారం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడు మలేరియా మనతోనే అంతం కావాలని అన్నారు. మలేరియాను పూర్తిగా 2030 వరకు నిర్మూలిద్దామని, మన ఆరోగ్యం మన చేతిలో ఉందని పేర్కొంటూ దోమతెరలు తదితర వినియోగించాలని వివరించారు. ఈ వైద్యశాఖ సిబ్బంది సురేందర్, దేవసాని వాసుదేవ్, నాగరాజు, రమేష్, నిరూప, అరుణ, కనకవ్వ, ఆశ కార్యకర్తలు రాణి, సుల్తానా బేగం, రాధిక, శ్యామల, నమిత తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/కొండాపూర్:** మండల పరిధిలోని మల్కాపూర్ అంగన్వాడి సెంటర్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. వచ్చే సంవత్సరం అంగన్వాడీ కేంద్రంలో చేరే చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మారుతమ్మ, ప్రమీల వనిత విజయలక్ష్మి ,మాలతి చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే వారి మంచి భవిష్యత్తు ఉంటుంది

**ప్రజాపక్షం/నర్సాపూర్:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అడిషనల్ ఎస్పి మహేందర్ అన్నారు నర్సాపూర్ విష్ణు ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిభ కనబరుచుకోవడానికి వారి కృషి ఎంతో అవసరం ఉంటుందని అన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు రాజు ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయడం ఎంతనో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి కాలేజ్ ప్రిన్సిపాల్ సంజయ్, దుబే వైపర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, విష్ణు ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ జామి వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథ్, బాపిరాజు, డాక్టర్ మల్లికార్జున్ కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి ఆలయంలో ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్ర మాట్లాడుతూ, లోక కళ్యాణార్థం పెద్దమ్మ ఆలయ మండపంలో గ్రామ ముత్తైదుల చేత కుంకుమార్చన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజా బాబు, ఉపాధ్యక్షులు మాసులనాగరాజు, కోశాధికారి రెడ్డి రాకేష్,మాజీ అధ్యక్షులు జలపోచయ్య, మాసుల కర్ణాకర్, జిపిస్వామి, తమ్మలి రమేష్, పంజా నవీన్, చెంద్రం, జాల రవి, గేరిగంటి బాబు, పున్న వెంకటస్వామి, రాజు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ కంతారెడ్డి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2001లో గులాబీ జెండాను పట్టుకుని వెళ్ళిన కేసీఆర్ 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఢిల్లీ నాయకుల మెడలో వంచి ఎంతోమంది అమరవీరుల త్యాగఫలంతో తెలంగాణ రాష్ట్రానికి సాధించుకున్నామన్నారు. దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. మొన్న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో తెలంగాణ ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ యాడాదిన్నర పాలనలోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణలో మరొకసారి కెసిఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రి గా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పోలీసులు పట్టించుకోవడం దారుణమన్నారు.అభివృద్ధిపై ప్రశ్నిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టులు చేయడం ఖండిస్తున్నామన్నారు. అధికార పార్టీకే అధికారులు మొగ్గు చూపడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాగరాజు, బాపురెడ్డి,కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగుస్వామి, అరుణ్ కుమార్, తిరుమల గౌడ్, దయాకర్, మాజీ కోఆప్షన్ గౌస్,రంజిత్ గౌడ్, దుబ్బ రాజా గౌడ్, పున్న వెంకటస్వామి, లక్ష్మి నర్సింలు, రాములు గౌడ్, గోపరి నర్సింలు, మావురం రాజు,నగేష్,బాల్ రెడ్డి, మైపాల్, పెంటయ్య, కైలాస్, పాల్గొన్నారు.

## 30న కంది సెంట్రల్ జైల్లో ఐరన్ స్క్రాప్ బహిరంగ వేలం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** కంది సెంట్రల్ జైలు లోని స్టీల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చిన వృదా ఐరన్ స్క్రాప్‌ను బహింరగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఈ నెల 30న ఉదయం 10.30 గంటలకు ఈవేలం పాట నిర్వహించనున్నట్లు జైలు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్ తెలిపారు. ఆసక్తి గలవారు రూపాయలు ఐదు వేలు డీడీ రూపంలో కట్టి ఇందులో పాల్గొనవచ్చని తెలిపారు. వేలంలో గెలిచిన వ్యక్తి మొత్తం నగదుతో పాటు 18 శాతంజిఎస్టీ అదనంగా చెల్లించి రెండు రోజుల్లో స్క్రాప్ మేటీరియల్ జైలు నుంచి తీసుకు వెళ్లాలని సూచించారు. అయితే వేలంలో గెలువని మిగతా వ్యక్తులకు వారు చెల్లించిన డీడీ నగదును వెంటనే తిరిగి చెల్లించబడుతుందన్నారు. వ్యాపారులు పెద్ద సంఖ్యలో ఈ బహిరంగ వేలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రజతోత్సవ సభ... విజయవంతంతో బిఆర్ఎస్ పూర్వవైభవం

**ప్రజాపక్షం/గజ్వేల్:** వరంగల్ లో ఈనెల 27న తలపెట్టిన బిఆర్ఎస్ రజతోత్సవ సభతో రాష్ట్రంలో పార్టీకి పూర్వవైభవం తేనుండగా, గజ్వేల్ నియోజకవర్గం నుండి ఆ సభకు పార్టీ శ్రేణులను భారీగా తరలిస్తామని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుండి సాధించిన విజయాలను అధినేత కేసిఆర్ ఈ సందర్భంగా గుర్తు చేయనుండగా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఇచ్చిన హామీలపై నిలదీస్తూ ప్రజలను చైతన్యం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను నమ్మించి నట్టేట ముంచగా, అవినీతి, అక్రమాలకు నిలయంగా సీఎం రేవంత్ సర్కార్ నిలుస్తున్నట్లు విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం చెందగా, ప్రజలు ఎక్కడికక్కడ హామీల అమలుకు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు ఎన్నికలు వస్తే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుందని, రుణమాఫీ, రైతు భరోసా మంజూరులో తప్పుడు లెక్కలు చూపుతూ ప్రజలను కాంగ్రెస్ మభ్యపెడుతున్నట్లు ఆరోపించారు.

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకియోద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, రహీం, బొగ్గుల చందు, రజిత గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, మదర్సా చైర్మన్ హైదర్ పటేల్, నేతలు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులపై అధికారుల వేధింపులు ఆపండి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ పట్టణంలోని పుట్ పాత్ లపై చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు దుకాణాలను తీసివేయలని వేధించడం మాను కోవాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవికాలం సందర్భంగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారని అటువంటి చిరు వ్యాపారులపై రెండు రోజుల నుండి మున్సిపల్ అధికారులు వేధిస్తూ చిరు వ్యాపారుల గంపలు, తోపుడు బండ్లు తీసేయాలని ఆదేశించారని ఇది ఎంతవరకు సమంజసమని కమిషనర్ ను ప్రశ్నించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వేసవికాలం పోయేవరకు వారిని వేధింపులను గురి చేయొద్దని సూచించారు. చిరు వ్యాపారులు చాలా పేద మధ్యతరగతి కుటుంబాలని వారు జీవనం సాగిస్తుంటారని అటువంటి వారిని వేధిస్తే మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ సమస్య పై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ప్రభు రెడ్డి, నాయకులు లింగారెడ్డి, మహ్మద్ జుబెర్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## ఎఎఎ అభాకస్ 2.0'' ఉచిత శిక్షణ యాప్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** విద్యార్థుల గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు ,రూపొందించిన ఏఏఏ అబాకస్ 2.0'' యాప్ ఉచిత శిక్షణ కార్యక్రమ పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీవేంకటేశ్వర్లు నేడు అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వ్యవస్థాపలకు అడ్ల గట్ట గంగాదర్ మాట్లాడుతూ న్యూరో టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి చేసిన ఈ అబాకస్ యాప్ ద్వారా విద్యార్థులు తమ చేతివేళ్లపై వేగవంతంగా జమ ,తీసీవేత్త, గుణాకార ,బాగాహార లెక్కలను శిక్షణ పొందగలుగుతారన్నారు. 10,000 వరకు సంఖ్యలను వేగంగా లెక్కించే సామర్థ్యం ఈ విధానంలో ఉందని వివరించారు. ఈ శిక్షణ శిబిరం పూర్తిగా ఆన్లైన్ ద్వారా నిర్వహించబడుతుందన్నారు. 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఈ యాప్ లెవెల్1 శిక్షణను ఉచితంగా పొందచ్చునని తెలిపారు. యాప్ యాక్సిస్ కోసం కేవలం రూ. 99 చెల్లించాల్సి ఉంటుంది .జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులో గణితం పట్ల భయం పోయి ఏకాగ్రత ,జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ వెంకటేశం ఏఎంఓ (అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్) బాలయ్య జిసిడిఓ సుప్రియా తాజుద్దీన్ అధికారులు పాల్గొన్నారు.

## సూరారం గ్రామములో 25 మంది విదేశీ ప్రతినిధుల పర్యటన



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** సదాశివ పేట మండలంలోని సూరారం గ్రామములో 25 మంది విదేశి ప్రతినిధులు పర్యటించారు. తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామి పథకం అమలు తీరును సమీక్షించేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ సృజన అదికారులున్నారు. విదేశి ప్రతినిదుల బృందానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్వాగతం పలికారు. పథకానికి అనుసందానంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు,. బృందం సభ్యులు పథకానికి లబ్ది పొందుతున్న గ్రామీణ కార్మికులతో మాట్లాడారు. ఉపాధి అవకాశాలు ,వేతన చెల్లింపులు ,మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. వారు పథకం ద్వారా గ్రామీణ జీవన విదానంలో జరిగిన మార్పులను దగ్గరగా గమనించారు. పర్యటన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లు పీల్డ్ అసిస్టెంట్లు విదేశి బృందానికి నీటి సంరక్షణ ,పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై సామాజిక తనిఖీ పై వివరించారు. విదేశీ ప్రతినిధులు తెలంగాణలో పథకం అమలు పద్ధతులను మెచ్చుకున్నారు. ప్రత్యేకించి డిజిటల్, మానిటరింగ్ విధానాలు పారదర్శక చెల్లింపులు ,వ్యవస్థలు మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను వారు ప్రశంసించారు. తెలంగాణ ఎంజీఎన్ఆర్ఈజిఎస్ పథకం గ్రామీణ అభివృద్ధికి ఒక ఆదర్శంగానిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏదేశాల్లో లేని ఈ ఉపాది హామి పథకం భారత దేశంలో మాత్రమే ఉన్నదని వారు ప్రశింసించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పని కల్పించడం గొప్ప విషయమన్నారు. అంతకు ముందు ఉపాది హామీ పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ పరితోష్ ఫంకజ్ అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురి అడిషనల్ కమిషనర్ శేషుకుమార్, ఎస్పిఎం మురళి పిడి డిఆర్డీఏ జ్యోతి అదనపు డి.ఆర్.డి.ఓలు బాలరాజు ,జంగారెడ్డి ఎన్డీఓ ప్రతినిదులు వర్షిని పంచాయతీ రాజ్ రెవెన్యూ శాఖల అదికారులు సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తాం



**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండల కేంద్రంలోని శుక్రవారం పోచారం లింగంపల్లి ప్రధాన రహదారి పై వాహనాలను తనిఖీ చేశారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసుమోదు చేస్తామని ఎస్ఐ పోచయ్య అన్నారు ఈ సందర్భంగా అయన్న మాట్లాడుతూ వాహన దారులు సరైన పత్రాలు చూపించాలని నెంబర్ ప్లేట్ లేని వాహానాలను సీజ్ చేస్తాం చేస్తుమాని అన్నారు మైనర్లలకు వాహనాలను ఇవ్వద్దని అన్నారు వేసవ కలం సందర్భంగా మీ పిల్లలకు బావిల దగ్గరికి చెరువు దగ్గరికి వెళ్ళకుండా చూడాలని అన్నారు.

## ఏడుపాయల్లో నీట మునిగి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** బంధువుల విందు కోసం వచ్చిన వచ్చిన ఓ వ్యక్తి శుక్రవారం ఏడుపాయల్లో నీట మునిగి చనిపోయాడు. నాగర్ కర్నూలు జిల్లా, పెద్ద కొత్త పల్లి మండలం, మరికెల్ గ్రామానికి చెందిన వీరస్వామి (40) తన భార్య మల్లేశ్వరి, ముగ్గురు పాపలు, ఒక బాబు తో కలసి, బంధువుల విందులో పాల్గొనడానికి శుక్రవారం ఉదయం ఏడుపాయల కు వచ్చాడు.అమ్మవారి దర్శనానికి ముందు స్నానం చేసేందుకు చెక్ డ్యాం వద్దకు వెళ్ళాడు. స్నానం చేసే క్రమంలో ప్రమాద వశాత్తు నీట మునిగి చనిపోయాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మృతుడు పెయింటర్ గా పని చేసే వాడని,కుటుంబీకులు తెలిపారు.

# ఐదుకోట్ల 40 లక్షలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ ను అభివృద్ధికి ప్రతీకంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ, నేతాజీ నగర్, సీతారామయ్య, కాలనీ గోకుల్ నగర్, తదితర కాలనీలో ఐదు కోట్ల 40 లక్షల రూపాయాల అంచానా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాబాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూన్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు పార్కులు, అంతర్గత మురుగు నీటీ కాలువలు ,వీధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వీటితో పాటు మరో రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ,మాజీ ఎంపీసీ యాదగిరియాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు నరసింహా రెడ్డి సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా క్రొవత్తుల ర్యాలీ

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఏపిఆర్ కాలనీ వాసులు గురువారం రాత్రి క్రొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి చర్యలు ఇక ముందు జరుగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టిగా జవాబు చెప్పాలన్నారు. మృతులకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు దైర్యం ప్రసాదించే విదంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎర్ర బాబురావు, అనురాధ, పుష్ప ,రామేశ్వరమ్మ, మౌనిక, వసుంధర,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా దినోత్సవం సందర్బంగా ర్యాలీ

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ప్రపంచ మలేరియా దినోత్సవం 2025 సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ నుండి డిఎంహెచ్ కార్యాలయం వరకు డిఎంహెచ్ ఓ అధికారిని ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జి.గాయిత్రి దేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క theme Malaria, ends with us. Reinvest /Reimagine /Reignite అనే నినాధంతో మలేరియా పైపోరాటంలో చేయాలని ప్రభుత్వాలు,పరిశోధకులు ,మలేరియా నివారణకు వనరులను తిరిగి కేటాయించాలని సరి కొత్త విధానాలను ప్రారంభించాలని ,మలేరియాను పూర్తిగా నిర్మూలించి సమిష్టి లక్ష్యం వైపు సామూహిక శక్తిని ప్రేరిపించాలని పిలుపు నిచ్చే ఒక నూతన వ్యూహం ద్వారా 2030 నాటికి పూర్తిగా మలేరియాను నిర్మూలించాలనే లక్ష్యంతో మనమందరం పనిచేయాలని ,దోమల నివారణకు సహకరించి దోమల భారీ నుండి కాపాడుకోవడం, ఇప్పటి వరకు సంగారెడ్డి జిల్లాలో 2022 లో రెండు కేసులు ,2023 లో 7 కేసులు ,2024లో 0 కేసులు 2025 ఇప్పటి వరకు కేసులునమోదు కాలేదని తెలిపారు. ఈ ర్యాలీలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ సునంద ,డాక్టర్ సంధ్యారాణి పిడి డిటీటీ డాక్టర్ శశాంక్ డిమో ఎం ప్రసాద్ హెచ్ఈఈఓ శ్రీనివాసరావు, హెచ్ఈ మంగమ్మ, ఎంపిహెచ్ వీరేశం ,వైద్య సిబ్బంది నర్సింగ్ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపిని బలోపేతం చేస్తాం



**ప్రజాపక్షం/కొండపాక:** బిజెపిని బలోపేతం చేస్తామని బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ అన్నారు.శుక్రవారం కొహెడ మండల కేంద్రంలోని సంఘం భవనంలో సంఘటన సంరచన అభియన్ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మండల ఎన్నికల ప్రభారీ, జనగామ వేణుగోపాల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొహెడ మండలంలో ఉన్న 50 బూత్ కమిటీల కార్యవర్గల లిస్ట్, క్రియశిలా సభ్యత్వ జాబితాతో పాటుగా కొహెడ మండల బీజేపీ దాని అనుబంధ 7మోర్చాల కార్యవర్గలకు ఆసక్తి గల నాయకుల పేర్లను ఈ సమావేశంలో తీసుకొని జిల్లా పార్టీకి పంపించడం జరిగింది.ఆసక్తి గల నాయకుల పేర్లను ఈ సమావేశంలో తీసుకొని జిల్లా పార్టీకి పంపించడం జరిగిందని, జిల్లా పార్టీ ఆమోదంతో ఈనెల 30లోపు పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ప్రకటించుకొని కొహెడ మండలంలో బిజెపి పార్టీనీ బలోపేతం చేసుకుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానులు గెలుపుంచుకునేందుకు ప్రజా సమస్యల పై పోరాటం సాగిస్తామని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, 27 గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం నష్టపోతున్న రైతాంగం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వహించటంతో అన్నదాతలు నష్టపోతున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీష్‌రావు సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీసి రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలపై రైతులను అడిగి తెలుసుకన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానలతో భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఏడాది వానకాలంలో లక్ష 53లవేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి కేవలం 52వేల మెట్రిక్ టన్నులే సేకరించిందన్నారు. మిగత 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలివేసిందన్నారు. అంటే మూడోంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని, రెండోంతుల ధాన్యాన్ని తక్కువ ధరకు రైతులు అమ్ముకున్నారన్నారు. యాసంగి పంటకు కూడ ప్రభుత్వం అనే నిర్లక్ష్యం కనబడుతుందన్నారు. ఇది రైతు కంటక ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని చెప్పి సగం మందికి కూడ చేయలేదన్నారు. గన్ని బ్యాగులు నాణ్యత లేకపోవటం వల్ల హమాలీలకు ఇబ్బందిగా మారిందని, తూకంలో క్వింటల్‌కు రెండుకిలోల తరుగు తీస్తున్నారన్నారు. అన్నదాతలను సత్వరమే అన్నివిధాల ఆదుకునేలా కాంగ్రెస్ సర్కార్ చర్యలు చేపట్టాలి బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీష్‌రావు వెల్లడించారు.

# బెస్మెంట్ పూర్తి చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు లక్ష




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ, ఇళ్ల పథకంలో బెస్మెంట్ పూర్తి చేసిన లబ్దిదారులకు లక్ష రూపాయలు అందజేసారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం న్యాల్కల్, మండల కేంద్రాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,సెట్విన్ చైర్మన్ గిరిదర్ రెడ్డి ,శాసన సభ్యులు మాణిక్‌రావు , అదనపు కలెక్టర్ మాదురిలు ఇందిరమ్మ ఇండ్లను బేస్మెంట్ వరకు పూర్తి చేసిన లబ్దిదారులకు ఒక లక్ష రూపాయల చెక్కులను పంఫిణి చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ, ఇండ్ల లబ్దిదారులకు ఇక ఇంటి నిర్మాణం పనులు వేగంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మేన్, శివకుమార్, ఆర్డీఓ రాంరెడ్డి, హౌసింగ్ అధికారి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు హన్మంత రావు పాటిల్ ఇందిరమ్మ, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్‌టిసి కండక్టర్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ఆర్‌టిసి బస్సులలో సురక్షితమైన ప్రయాణంతో పాటు భద్రత మరియు భరోసా ఉంటుందని సిద్దిపేట ఆర్‌టిసి డిపో మేనేజర్ టి రఘు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రయాణికురాలు సిద్దిపేటకు ఆర్‌టిసి డిపోకు చెందిన TS36T 1586 బస్సులో కామారెడ్డి నుండి ముస్తాబాద్ ప్రయాణం చేస్తూ ముస్తాబాద్‌లో బస్సు దిగే క్రమంలో తన పర్సును బస్సులో మరిచిపోయినట్లు తెలిపారు. ఆమె పర్సులో 10గ్రాముల బంగారం,10వేల నగదును గమనించిన కండక్టర్ వేణుగోపాల్ (290410) పర్సును సిద్దిపేట ఆర్‌టిసి బస్టాండ్ స్టేషన్ మేనేజర్‌కు అందజేశారన్నారు. డిపో మేనేజర్ రఘు,స్టేషన్ మేనేజర్ బాలకిషన్‌లు పోలీస్ సెక్యూరిటీ సురేష్ ఆధ్వర్యంలో బాధితురాలు పెద్ద వాల్గోట్ గ్రామం,సిరికొండ మండలానికి చెందిన వడియక నీరజ భర్త కృష్ణారెడ్డి లకు పర్సును అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ బంగారు ఆభరణాలు,నగదు కలిపి 1,10,000 రూపాయల విలువ గలిగిన పర్సును తమకు అప్పగించినందుకు డిపో మేనేజర్,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేయకుంటే నేడు తనకు చాలా నష్టం జరిగేదని అన్నారు.

# శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించిన దుబ్బాక ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్‌ను దుబ్బాక ఎంఎల్ఎ కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. శుక్రవారం నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించి అతని ఆరోగ్యపరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అంధించే విధంగా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. త్వరగా కోల్కోవాలని ఎంఎల్ఎ అక్షాంక్షించారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సివిల్ సప్లయ్ అధికారులు

**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల దుద్దెడలోని పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పరిశీలించారు.సివిల్ సప్లై సిఆర్ఓ ఐఎఎస్ అధికారి ఫణిందర్ కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సెంటర్లో విద్యుత్ లైట్లు, నీటి, నీడ వసతి కల్పించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల వద్ద నుంచి ఎలా కొనుగోలు చేస్తున్నారని విషయాన్ని అధికారులు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తనుజ పిఎసిఎస్ సిబ్బంది రాజు, ట్యాబ్ ఛార్జ్ చెరుకు లక్ష్మి , ఏఈవో తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/కొండపాక:** భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన సదస్సు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని తహసీల్దార్ దిలీప్ నాయక్ వ్యవసాయశాఖ అధికారి శివరామకృష్ణ తెలిపారు.కొండపాకలోని విలేజ్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ హాజరై చట్టంపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.రైతుల అనుమానాలను నివృత్తి చేస్తారని తెలిపారు.రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సూచించారు.

# కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/కొండపాక:** కేంద్ర ప్రభుత్వం కార్మిక, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని గవర్నమెంట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సిఐటియు మండల విస్తృత సమావేశంలో పాల్గొని సందబోయిన ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో సంఘటిత, అసంఘటితరంగా కార్మికుల ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగస్తులు వివిధ తరగతుల ప్రజలు ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కుకునూరుపల్లి, కొండపాక మండల కన్వీనర్, జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య, సిఐటియు కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు భోగి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మహిళ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా నాగరాణి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మహిళ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా సూరగొని నాగరాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లా సిసిఎస్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాణి సిద్దిపేట జిల్లా మహిళ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఈ మేరకు మహిళ పోలీస్‌స్టేషన్‌లోని సిఐ దుర్గను ఎస్ఐ నాగరాణి మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఆనంతరం మహిళ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్ఐ నాగరాణి మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులను నిర్వహిస్తానన్నారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తానన్నారు. మహిళ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి



**ప్రజాపక్షం/ముత్తారం :** నిరుపేద కుటుంబానికి చెందిన గోలి పుష్మమ్మ (58) సంవత్సరాల గల మహిళ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన సంఘటన ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా ప్రతి నెల నెల వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ మందులు వాడేదని కొద్ది రోజుల క్రితమే కూతురు వద్దకు వెళ్లి గ్రామానికి వచ్చిన పుష్మమ్మ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఒకసారి గా చాతిలో నొప్పి వస్తుందని వారి బంధువులకు తెలుపగా ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలోనే మరణించిందని తెలిపారు. కాగా పుష్మమ్మ భర్త రాజయ్య గతంలో మృతి చెందారు. మృతురాలికి ఒక కొడుకు రమేష్ (మతిస్థిమత లేదు) ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మృతురాలి కుటు ంబానికి కిషన్ రెడ్డి సహాయం నిరుపేద కుటుంబానికి చెందిన మృతురాలు గోలి పుష్మమ్మ అంత్యక్రియలకు నిర్వహించేందుకు డబ్బులు లేకపోవడంతో మృతురాలి అంత్యక్రియలకు ప్రధానంగా అవసరమయ్యే కట్టెలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి వేల రూపాయలతో కట్టెలను కొనుగోలు చేసి మృతురాలి కుటుంబానికి అందజేశారు.

# వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరణ చేయండి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామపంచాయితీకి చెందిన నీటిశుద్ధి కర్మాగార యంత్రం నపనిచేయడం లేదని అది మూసి ఉంటుందని పక్షం రోజులుగా తెరవడం లేదని గొల్లపల్లి గ్రామస్థులు కార్యదర్శికి మరమ్మతులు చేయించాలని తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందించారు.తక్కువ ఖర్చుతో ఇన్ని రోజులు వెలదీశామని ప్రైవేటు ప్రాంతాలకు వెళ్ళి ఎక్కువ డబ్బులు వెచ్చించి మినరల్ వాటర్ కొనవలసి ఉంటుందని అన్నారు. త్వరితగతిన మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అక్కడి కాలనీవాసులు దాసరిగణేష్.శాగలక్ష్మణ్,దాసరిపవన్.ఆకుల సృజన్ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# మలేరియాను నివారిద్దాం

## జిల్లా వైద్య అధికారి అన్నా ప్రసన్నకుమారి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** మలేరియా నివారించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని జిల్లా వైద్యాధి కారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి స్థానిక అయ్యప్ప టెంపుల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మలేరియా రాకుండ, 2030 వరకు మలేరియాను నిర్మూలించాలని ప్రభుత్వం లక్ష్యమని, వివిధ ప్రభుత్వ శాఖలను మరియు ప్రజలను భాగ సౌమ్యం చేస్తూ కార్యాక్రమముల ద్వారా ప్రజలలో మలేరియా వ్యాధిని ఆరిక ట్టుటకు, దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకేళ్తున్నామన్నారు. ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయితి సిబ్బంది సమష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం మరియు శుక్ర వారం డ్రైడే పాటించేటట్లు చేయాన్నారు. పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, సీసాలు, కూలర్లలో నీరు నిల్వ వున్న దోమలు గుడ్లు పెట్టును. కావున వాటిని తోలగించాలని అన్నారు. చలితో కూడిన జ్వరము వచ్చిన దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమములో డాక్టర్ బి. శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ వి.వాణిశ్రీ, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ కె.వి. సుధాకర్‌రెడ్డి, ప్రోగ్రాంఅధికారి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారి, క్రె. ఉమామహేశ్వర్, సిహెచ్‌ఒ, క్రె.రమేష్, డిపిఎమ్‌ఒ,టి. రాజేశం, యంపిహెచ్ఇఒ., పి. రవీందర్,బి.అంజయ్య, సబ్ యూనిట్ అధికారులు, శ్రీ సి.హెచ్. శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు, రాఘువాపూర్,రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎ (ఫిమేల్), (మేల్), ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో వెలగని వీధిదీపాలు

## చిమ్మ చీకట్లో పలు వీధులు

## - పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు ప్రధాన రోడ్డు ఇది. ఈ రోడ్డు గుండా నిత్యం వందలాది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు.ఓడేడు బస్టాండ్ నుండి ప్రభుత్వ పాఠశాలకి వెళ్లే ప్రధాన రహదారి వరకు, అలాగే మూడో వార్డు బీసీ కాలనీలో 10 రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రోడ్డు గుండా ఉన్న దుకాణాలు మూసివేశాక చిమ్మచీకట్లు కమ్ముకుంటున్నాయి. భయం.. భయం : వీధి దీపాలు పనిచేయక పోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత పది రోజుల నుండి ప్రధాన రహదారితోపాటు మూడో వార్డులో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో ఈ మార్గంలో వెళ్లాలంటే భయపడుతున్నట్లు స్థానికులు తెలిపారు. చిమ్మ చీకట్లో నడిచి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామన్నారు. చీకట్లో దుండగులు దోపిడీ చేయడం, కొంత మంది ఆకతాయిలు యువతులతో అసభ్యంగా ప్రవర్తించే అవకాశాలు ఉన్నాయని, రాత్రి వేళలో రాకపోకలు చేయాల్సి వచ్చినప్పుడు భయంగానే వెళ్తామని పలువురు మహిళలు, యువతులు తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం పంచాయతీ కార్యదర్శి సంధ్య : ఇదే విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య ని వివరణ కోరగా ప్రస్తుతం గ్రామపంచాయతీలో డబ్బులు లేవు అందువల్లే వీధి దీపాలు వెలుగని చోట్లలో విధి దీపాలు పెట్టలేకపోతున్నాం అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్య తెలిపారు.

# మలేరియాపై నిర్లక్ష్యం వద్దు : డాక్టర్ అమరేందర్‌రావు




**ప్రజాపక్షం/ముత్తారం :** జ్వరమే కదా అని తేలిగ్గా తీసుకుంటే అది మలేరియా కావచ్చు. ప్రాణాంతకంగా మారొచ్చు. సరైన సమయంలో సరైన చికిత్స తీసుకుంటే ప్రమాదం నుంచి బయటపడేందుకు అవకాశం ఉంది. కానీ వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంమేలని, ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని వైద్యులు అమరేందర్ రావు సూచిస్తున్నారు.శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు వైద్య సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా మీదుగా ఎంపీడీవో కార్యాలయం మీదుగా గ్రామపంచాయతీ వరకు మలేరియా నిర్మూలన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మలేరియా నిర్మూలన కోసం నినాదాలు చేస్తూ మంగళవారం,శుక్రవారం అన్నివేళలా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డ్రైడే పాటించాలని ఇంటి చుట్టూ నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలని మురికి నీటిలో ఆయిల్ ఫాల్స్ వేసుకోవాలని దోమతెరలు వాడాలని దోమలు అభివృద్ధి చెందకుండా వారంలో రెండుసార్లు పాత నీరు అంతా పడబోసి మళ్లీ నీరు పట్టుకోవాలని దోమలు,ఈగల అభివృద్ధిని అరికట్టే చర్యలు తీసుకోవాలని అమరేందర్ రావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసీమని, ఫార్మసిస్ట్ జగదీష్,ల్యాబ్ టెక్నీషియన్ అనిల్,స్టాఫ్ నర్స్ రవళి,ఝాన్సీ హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాస్, వైద్య సిబ్బంది.తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళి



**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ :** శుక్రవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలోజమ్మూ కాశ్మీర్ పెహల్గాంలో ఉగ్రవాద దాడిలో చనిపోయిన యాత్రికులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించుకుంటూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ వెంటనే ఉగ్రవాదులను అనిచి వేయడానికి వారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఇలాంటివి ఇకముందు జరగకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ దేవుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ ,మాజీ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్ ,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ ,మాజీ కౌన్సిలర్ తూముల సుభాష్ రావు, కాంగ్రెస్ నాయకులు విజయేందర్ రెడ్డి ,అడపా సంతోష్,గులాం కాజా ఫిరోజ్ ఖాన్, బుర్ర తిరుపతి ,నక్క సతీష్ ,రవి,శంకర్ ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం పట్టణంలో ఆనారోగ్యానికి గురైన బిఆర్ఎస్ నాయకుడు మాడిశెట్టి రవి, 1వ డివిజన్ నాయకుడు షేక్ సజ్జు తల్లి మరణించిడంతో ఆయన కుటుంబసభ్యులను, నాయకురాలు కొంద్రు రమాదేవి మామ మరణించడంతో ఆమె కుటుంబసభ్యులను, యువ నాయకుడు పల్లికొండ నరేష్ అమ్మమ్మ మరణించడంతో నరేష్‌ను, విలేజి రామగుండంలో తేజ భార్య మరణించడంతో అతడి కుటుంబసభ్యులను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్రవారం పరామర్శించారు. అదేవిధంగా పాలకుర్తి మండలం జయ్యారంకు చెందిన మేడిపల్లి ప్యాక్స్ ఛైర్మన్ మామిడాల ప్రభాకర్ సోదరుడు మామిడాల శ్రీనివాస్ మరణించడంతో అతడి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే చందర్ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఒకటో డివిజన్ మాజీ కార్పొరేటర్ ముదం శ్రీనివాస్, నాయకులు కుమ్మరి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, కత్తెరమల్ల నర్సింగ్, ఇందారపు మల్లేష్, కర్రావుల రామరాజు, మహేందర్‌లు ఉన్నారు.

# ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల పట్టణ సమీపంలోని శ్రీ ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం సుహాసి నిలు నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది.నాల్గవ శుక్రవారం సందర్భంగా శ్రీ సూర్య ధన్వం తరి దేవాలయంలో వెలసిన మాతా ధన లక్ష్మి దేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమా ర్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం మహిళలు భక్తులు భక్తి, శ్రద్ధలతో గావించారు.మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకరిని ఎం పిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంల ఆశీర్వచనములతో సన్మానించారు. దేవాలయ సప్తమ బ్రహ్మోత్సవాలు మే 8 నుండి 12 వరకు ఐదు రోజుల పాటు జరుగుతాయని ఆలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని ఆలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్.వడ్లగట్ట రాజన్నధర్మకర్త భారతాల రాజసాగర్,ఆలయ అర్చకులుచిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, సాయి రాణి, విజయ, పద్మావతి, సుమన, దేవి, భారతిలు పాల్గొన్నారు.

# ధర్మపురిలో బంద్ ప్రశాంతం



**ప్రజాపక్షం / ధర్మపురి:** జమ్మూకాశ్మీర్‌లోని అనంత్ నాగ్ జిల్లా పహల్ గాం లో ఇటీవల ఉగ్రవాదులు హిందువులపై చేసిన దాడిని ఖండిస్తూ శుక్రవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతమైంది. ఉదయం నుండి సాయంత్రం వరకు హోటళ్లు, దుకాణాలు, పెట్రోల్ బంక్‌లు, పాన్ షాపులు తదితర వాటిని మూసివేసి బంద్‌కు సహకరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్డు నిర్మానుష్యమైనవి. నిత్యం రద్దీగా ఉండే నంది, గాంధీ చౌరస్తాలతో పాటు టెంపుల్ రోడ్, కూరగాయల మార్కెట్లు జన సంచారం లేక నిర్మానుష్యమైనవి. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు బంద్‌లో పాల్గొన్నారు. ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షులు జహంగీర్ ఆధ్వర్యంలో ముస్లింలంతా ఏకమై గాంధీ విగ్రహం నుండి నంది కూడలి వరకు బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను ఉరి తీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** జగిత్యాల పట్టణంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ బంద్ సంపూర్ణంగా విజయవంతం జరిగిందని, ఇటీవల కశ్మీర్ లో జరిగిన ఉగ్రముకల దాడులను ఖండిస్తూ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన హిందూ సోదరులకు నివాళులు అర్పిస్తూ శుక్రవారం రోజున జగిత్యాల పట్టణ హిందూ ఐక్య వేదిక బంద్ కు పిలుపునిచ్చి బంద్ నిర్వహించడం జరిగింది. అనంతరం జగిత్యాల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జగిత్యాల కులాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారన్నారు.